క్లుప్తంగా

నూకాంబిక తల్లి బోనాల పండుగ



రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని శ్రీనూకాంబిక అమ్మవారి బోనాల పండుగను ఆదివారం కమ్మల విమల–సత్యనారాయణశర్మ దంపతులు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఆషాఢ మాసం నూకాంబిక అమ్మవారికి అంతర్గాం మండలంలో నూతనంగా బోనాల పండుగను ప్రారంభించామని, దీనిలో భాగంగానే నూకాంబిక అమ్మవారి ఆలయంలో ఉదయం రుద్రాభిషేకం, దుర్గామాత హోమం, కుంకుమార్చన నిర్వహించామన్నారు. బోనాలు సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు, జాయింట్ సెక్రటరీ రాజేశ్, రఘు, ఆనంద్, శంకర్‌రెడ్డి, ఘంటసాల నాగరాజు పాల్గొన్నారు.

ఆలయంలో గోపూజ



గోమాతకు పూజ చేస్తున్న భక్తులు

ధర్మారం: మండల కేంద్రంలోని హరిహరసుత అయ్యప్పస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు తాటిపెల్లి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా భక్తులు హాజరయ్యారు.

కల్కి భగవాన్ ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

ధర్మారం: మండల కేంద్రంలోని శ్రీకల్కి భగవాన్ ఆలయంలో స్వర్ణయుగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఘనంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. స్థానిక భగవాన్ భక్తుడు పుస్కూరి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వంద మంది భక్తులు హాజరై పూజలు చేశారు.

ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

పాలకుర్తి: ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దిన వేడుకలను ఈనెల 7న ఘనంగా నిర్వహించాలని, గ్రామగ్రామాన మాదిగ జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎంఆర్‌పీఎస్ జెండాను ఎగరేయాలని సంఘం మండల ఇన్‌చార్జి కొండల రాజేందర్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని గ్రామాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసిన అనంతరం సమావేశంలో మాట్లాడారు.

మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు

పాలకుర్తి: జయ్యారం గ్రామంలో ఆదివారం బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల నియంత్రణపై స్థానికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై స్వామి పాల్గొని మాట్లాడారు.

ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

రామగుండం: లింగాపూర్ ఆదర్శ విద్యాలయంలో పదోతరగతి పూర్తి చేసుకొని ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ పంబాల సదానందంయాదవ్ అన్నారు. ఆదివారం విద్యార్థుల ఫ్లెక్సీలను కూడళ్లలో కట్టించారు. పి.శ్రీవల్లి, నిదా తస్నీమ్, కె.సరస్వతి, డి.లాస్య, ఎ.ప్రసూనను అభినందించారు.

మహిళా కార్మికురాళ్లను వేధిస్తే సహించం

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో చెత్త బండ్లపై పని చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికురాళ్లను వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ అన్నారు. స్థానిక గాంధీనగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

సాధు సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా శ్రావణ్‌కుమార్

గోదావరిఖనిటౌన్: రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా ధర్మ ప్రచారక్‌గా శ్రీరాజశ్యామల దేవి ఉపాసకులు శ్రావణ్‌కుమార్ స్వామీజీని నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు యోగి అంబికేశ్వరానంద స్వామీజీ, జాతీయ కార్యదర్శి విద్య నృసింహ భారతి స్వామీజీ ఒక ప్రకటనలో తెలిపారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



గుంపుల మానేరు నుంచి ట్రాక్టర్లలో ఇసుక రవాణా

ఓదెల: గుంపుల మానేరు కేంద్రంగా ఇసుక రవాణా జోరందుకుంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పేరిట అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. గుంపుల రామభద్ర వంతెనకిరువైపులా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను భారీ వాహనాలతో పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గుంపుల మానేరు నుంచి ఇసుకను జమ్మికుంట, వావిలాల, హన్మకొండ, హైదరాబాద్ వరకు రవాణా అవుతున్నట్లు సమాచారం. ట్రాక్టర్లలో కూలీలతో కాకుండా పొక్లెయిన్‌తో ఇసుకను భారీ వాహనాల్లో హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. మానేరులోని ఇసుక కొంతకాలంగా అక్రమంగా రవాణా జరగుతున్నా రామభద్ర వంతెన పైనుంచి అధికారులు చోద్యంగా చూస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గుంపుల మానేరుకు ఇవతలి వైపున కాకుండా చుట్టు గ్రామాలకు చెందిన వ్యాపారులు లారీలతో రూ.లక్షల ఇసుకను రవాణా చేస్తున్నట్లు సమాచారం. గుంపుల మానేరు ఇసుక రవాణా జరగుతున్నా ఉన్నతాధికారులు సైతం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇసుక రవాణాతో రామభద్ర వంతెనకు ముప్పుతోపాటు భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మానేరు నుంచి రవాణా ఆపాయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



సుల్తానాబాద్ వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్సవ విగ్రహాలకు క్షీరాభిషేకం చేస్తున్న పల్ల మురళి తదితరులు



జ్యోతినగర్: పారాయణం చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

సుల్తానాబాద్: తొలి ఏకాదశి సందర్భంగా ఆదివారం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయం, సాంబశివాలయం, పురాతన, పూసల శివాలయాల్లో క్షీరాభిషేకం నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్సవ విగ్రహాలకు కమిటీ చైర్మన్ పల్ల మురళి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు.
జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం రింగ్ రోడ్ సమీపంలోని భక్తాంజనేయస్వామి దేవాలయంలో అర్చకుడు గోపినాథ్ స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో జ్యోతి వెలిగించి శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం ఐదుసార్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.
జూలపల్లి: జూలపల్లిలోని శ్రీరాజరాజేశ్వస్వామి ఆలయంతోపాటు కుమ్మరికుంట కోదండ రామాలయం, వెంకట్రావుపల్లె వేంకటేశ్వరస్వామి ఆలయం, పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయాల్లో పూజలు చేశారు.
ఎలిగేడు: పలు గ్రామాల్లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దారి మైసమ్మను కొలిచి పూజలు చేశారు. ఇళ్లలో మైసమ్మ దేవతకు పూజలు నిర్వహించారు.
ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో భక్తులు పూజలు చేశారు. పూజారి దూపం వీరభద్రయ్య ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి, సీతరామచంద్రస్వామి, నందీశ్వరుడికి పూజలు నిర్వహించారు.
కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ప్రజలు ఉదయాన్నే ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఉపవాస దీక్షలతో నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు తీసుకున్నారు.



ఓదెల: కొలనూర్‌లో..





యైటింక్లయిన్‌కాలనీ: పీరీలను ఊరేగిస్తున్న భక్తులు, జ్యోతినగర్: ఐదో డివిజన్లో..

ఊరూరా మొహర్రం వేడుకలు

పెద్దపల్లిరూరల్/యైటింక్లయిన్‌కాలనీ/ఓదెల/కాల్వశ్రీరాంపూర్/జ్యోతినగర్: జిల్లాలో ఆదివారం మొహర్రం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పీరీలు ఊరేగింపుగా వాడవాడన వెళ్తుండగా.. ప్రజలంతా భక్తిభావంతో మొక్కులు సమర్పించారు. ప్రవక్త మహమ్మద్ మనవళ్లు హసన్, హుస్సేన్ల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ జరుపుకుంటున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.



పెద్దపల్లిరూరల్: రంగాపూర్‌లో..

ఇవేం అభివృద్ధి పనులు..?

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో రూ.కోట్లాది నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో బల్దియా అధికారుల పర్యవేక్షణ కొరవడింది. కాంట్రాక్టర్లు ఇష్టారీతిన పనులు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌లోని అబ్దుల్‌కలాం రోడ్డు నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, అధికారులు ఇటీవల నిర్మించిన రోడ్డుపై మ్యాన్ హోల్ పగిలిపోయి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. స్థానిక అడ్డగుంటపల్లి రహదారి సమీపంలోని చింత చెట్టు దగ్గర కొత్తగా వేసిన సీసీ రోడ్డుపై మ్యాన్‌హోల్‌కు ఇంటర్నల్ కనెక్షన్ ఇవ్వకపోవడంతోపాటు డ్రెయినేజీ మ్యాన్‌హోల్ కూడా పగిలిపోయి మురుగునీరంతా రోడ్డుపైకి వస్తోందని సమీపంలోనే నివాసం ఉంటున్న నముతాబాద్ కిరణ్‌జీ అనే అడ్వకేట్ ఆరోపించారు. తన ఇంటి ముందు సెంటర్ డ్రైనేజీకి ఇంటర్నెల్ కనెక్షన్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని తెలిపాడు. ఇదే తరహాలో చాలా చోట్ల ఇష్టం వచ్చినట్లు కాంట్రాక్టర్లు రోడ్ల నిర్మాణాలు చేపడుతూ, స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆరోపించాడు. బల్దియా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.



కొత్త రోడ్డుపై పగిలిన మ్యాన్‌హోల్ నుంచి ప్రవహిస్తున్న మురుగు నీరు

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న రవీందర్

సుల్తానాబాద్: పట్టణానికి చెందిన కలెగూర విజయ్‌కుమార్ ఆదిలాబాద్ గ్రేడ్–3 మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతి సందర్భంగా సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో సన్మానించారు. పెద్దపల్లి మున్సిపల్ మేనేజర్ నుంచి ఆదిలాబాద్ గ్రేడ్–3 మున్సిపల్ కమిషనర్‌గా పదోన్నతిపై బాధ్యతలు చేపటనున్న సందర్భంగా సత్కరించారు. ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ అంతటి శంకరయ్య, మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి, సామల హరికృష్ణ, ఎల్లె రాజు, గజబీంకర్ శ్రీనివాస్ ఉన్నారు.

మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న యూత్ సభ్యులు

జ్యోతినగర్: వానాకాలంలో నాటిన మొక్కలు ఎండాకాలంలో మనకు నీడనిస్తాయని శ్రీభగవతి యూత్ అధ్యక్షుడు కంకటి రవిగౌడ్ అన్నారు. ఆదివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లోని రాధాకృష్ణ దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి కాలనీవాసులకు మొక్కలను పంపిణీ చేశారు. వ్యాపారవేత్త మాచిడి మహేందర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడంతోపాటు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ముకుందరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ ఒల్లాల సురేశ్, గోపాల్‌రెడ్డి, సాయికృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అల్ల నేరేడు.. కిలో రూ.120

సుల్తానాబాద్: పట్టణంలోని మార్కెట్లోకి అల్ల నేరేడు పండ్లు వచ్చాయి. కిలోకు రూ.100 నుంచి రూ.120 వరకు విక్రయించారు. ధర రోజురోజుకు పెరుగుతోందని అల్ల నేరేడు ప్రియులు ఆందోళన చెందుతున్నారు.

క్రీడలతో మంచి భవిష్యత్తు



క్రీడాకారులతో సీఐ ప్రవీణ్‌కుమార్


జ్యోతినగర్: క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందని రామగుండం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో 22 యార్డ్స్ క్రికెట్ క్యాంపు ఆధ్వర్యంలో జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ పోటీలను ప్రారంభించారు. సీనియర్ పీఈటీ సుదేష్, ట్రినిటి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యుగందర్, డాక్టర్ సత్యంబాబు, అయూబ్, మహేందర్ పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

గోదావరిఖని: బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు దాసరి విజయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేశ్, ముస్తఫా, దూళికట్ట సతీశ్, పంజా శ్రీనివాస్, కాంపల్లి సతీశ్, గడ్డం శ్రీనివాస్, గుడికందుల రవి, ముల్లంగుల రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



చూడరారండి.. ఒంటెద్దు బండి..

మంథనిరూరల్: సాధారణంగా రెండు ఎడ్లతో నడిచే బండ్లను మాత్రమే చూస్తుంటాం. కానీ చిన్నచిన్న పనులకు ఉపయోగించేలా ఒంటెద్దు బండిని తయారు చేశాడో రైతు. దుబ్బపల్లి గ్రామానికి చెందిన మండల తిరుపతి అనే రైతు ఒంటెద్దు బండిని తయారు చేసి తన అవసరాలకు వాడుతున్నాడు. ఆదివారం బెస్తపల్లి నుంచి ఈత కొమ్మల కట్టలను తీసుకొస్తుండగా.. సాక్షి కెమెరా క్లిక్‌మనిపించింది.



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం ఆనుకొని ఉన్న దారికి అడ్డంగా మున్సిపల్ అధికారులు ముళ్ల కంచె వేసి రాకపోకలు సాగనివ్వడం లేదు. ఫలితంగా శంకర్‌గంజ్, జెండా ప్రాంతంవారు సాగర్ రోడ్డుకు వెళ్లాలంటే చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తోందంటూ మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముళ్ల కంచె తొలగిస్తే ఆఫీసు గోడకే మూత్ర విసర్జన చేస్తున్నారంటున్న అధికారులు సులభ్ నిర్వహణ సరిగా ఉండేలా చూడాలే కానీ.. ఇలా రోడ్డుకడ్డంగా కంచె వేయడమేమిటని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే కంచెను తొలగించి సాగర్ రోడ్డుకు వెళ్లేలా మార్గం సుగమం చేయాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణిలో ఉద్యోగ విరమణ చేసిన జక్కుల నారాయణను ఆదివారం ఘనంగా సన్మానించారు. స్థానిక స్ఫూర్తి భవన్‌లో ఆత్మీయ సభ నిర్వహించారు. శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. దళిత సంఘాల ఐక్యవేదిక నాయకుడు పులి మోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సింగరేణి గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కంది రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

రామగిరి: కార్మికుల సంక్షేమానికి ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆర్జీ ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సెంటినరికాలనీ శ్రీపాద భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు బత్తుల రమేశ్, రామారావు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదం చేయండి

రామగిరి: ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణి, కాంట్రాక్టు కార్మికులు విజయవంతం చేయాలని ఆర్జీ–3 సింగరేణి యూనియన్ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సెంటినరికాలనీలోని శ్రీపాద భవన్‌లో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. జేఏసీ కన్వీనర్, ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, ఏఐటీయూసీ సెక్రటరీ జూపాక రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.
యైటింక్లయిన్‌కాలనీ: ఈనెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్, జిల్లా అధ్యక్షుడు లచ్చన్న పిలుపునిచ్చారు. ఆదివారం యైటింక్లయిన్‌కాలనీలో సింగరేణి ఆర్జీ–2 ఏరియాలో వివిధ సెక్షన్లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సంపత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం చేయాలి



నినాదాలు చేస్తున్న కార్మికులతో ముత్యంరావు

సుల్తానాబాద్: ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెలో సబ్బండవర్గ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద లారీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. యజమానులకు లాభం చేసే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో నిర్వహిస్తున్నారన్నారు. సీఐటీయూ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోగుల తిరుపతి, జంగా తిరుపతిరెడ్డి తదితరులున్నారు.

పది గంటల పని విధానం వద్దు



పెద్దపల్లి బస్టాండ్ వద్ద నాయకుల నిరసన

పెద్దపల్లిరూరల్: పది గంటల విధానం అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. జీవో నం.282ను జారీ చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ అన్నారు. జీవో ప్రతులను దహనం చేశారు. నాయకులు నరేశ్, ముస్తఫా, సాగర్, రవి, చంద్రయ్య, నవీన్, మధు తదితరులున్నారు.
జ్యోతినగర్: రాష్ట్ర ప్రభుత్వం షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం పని గంటలను పెంచుతూ విడుదల చేసిన జీవో నంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని జీవో ప్రతిని దహనం చేశారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో సీఐటీయూ అనుబంధ ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.భిక్షపతి మాట్లాడారు. జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఏరియా కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ముత్తారం: ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌కు చెందిన చొప్పరి సదానందం(40) మద్యానికి బానిసై ఈనెల 5న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఐదేళ్ల నుంచి సదానందం మద్యం తాగుతూ ఇంట్లో గొడవ చేసేవాడు. మృతుడి భార్య భారతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు.

కోలిండియా వేతనాలు అమలు చేయాలి

గోదావరిఖని: కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలని కోరారు. ఆదివారం గోదావరిఖనికి వచ్చిన రాష్ట్ర మంత్రి వివేక్‌కు వినతిపత్రం అందజేశారు. సంస్థలో 35వేల మంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు పని చేస్తున్నారని, చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఐఎఫ్‌టీయూ నాయకులు ఇ.నరేశ్, చిలుక శంకర్, రామకృష్ణ, ఐ.రాజేశం, ఎస్.ప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్, SR - 9573331940
మంథని : రాజేశ్ - 9676603963
రామగుండం : ప్రశాంత్ - 9652397696
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా :
9951602934
Office mail : knrjagati@gmail.com